


## నేడు హనుమత్ శోభాయాత్ర

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 01 శనివారం సంపుటి : 28 సంచిక : 134

# జార్జి ఆశయాలే లక్ష్యంగా విద్యా సంస్థల నిర్వహణ

### - ఘనంగా జార్జి 92 వ జయంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



అగ్ని న్యూస్,మార్కాపురం: వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు అందించాలన్న సామాజిక సేవా దృక్పథంతో నాడు డాక్టర్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించడం జరిగిందని, ఆ లక్ష్య సాధన ధ్యేయంగా జార్జి విద్యాసంస్థలు ముందుకు వెళ్తున్నాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు.జార్జి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ సామ్యూల్ జార్జి 92 వ జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేష్ జార్జి స్మృతి వనంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటగా ఇంజనీరింగ్ కళాశాలలో మా తండ్రి జార్జి మార్కాపురంలో స్థాపించడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను ప్రతి పేద విద్యార్థికి అందించాలన్న ధ్యేయంతో 1997 లో కళాశాలను స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు.రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడంతోపాటు వారికి మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో పాటు వివిధ రంగాలలో శిక్షణ ను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తమ సంస్థ తీర్చిదిద్దుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజబాబు, డిన్ ఎం. మస్తానయ్య, ఈశ్వరయ్య డానియల్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

### నెంబర్ ప్లేట్లపై...ఇష్టం వచ్చిన రాతలు రాస్తే

# సీజ్ చేస్తాం

### - సిఐ ఆవుల వెంకటేశ్వర్లు





అగ్ని న్యూస్,మార్కాపురం: సర్కిల్ పరిధిలోనీ ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్ల పైన.. ఫలానా ఎమ్మెల్యే తాలూకా, ఫలానా నాయకుడి తాలూకా అని స్టిక్కరింగ్ చేయించిన వాహనాలను గుర్తించి వాటిపైన కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు శుక్రవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనానికి ఇచ్చిన నెంబర్ కాకుండా ఏ ఇతర పేర్లు కానీ బొమ్మలు కానీ ఉన్న వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వాహనదారులకు సీఐ హెచ్చరించారు.మార్కాపురంలో కొందరు యువకులు తమ బైక్ నెంబర్ ప్లేట్ పై

2లో

## గుండెపోటుతో ప్రయాణికుడు మృతి



అగ్ని న్యూస్, కనిగిరి : ఒంగోలు నుంచి కనిగిరికి వెలుతున్న ఆర్టీసీ బస్సులో వెలిగండ్ల మండలం అగ్రహారానికి చెందిన ఫొటోగ్రాఫర్ రామకృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. ఒంగోలులో చదువుతున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కనిగిరి డిపోలో ఆర్టీసీ డ్రైవర్ వెళ్లి చూడగా.. సీటులో వ్యక్తి పడిపోయి ఉన్నాడు. రామకృష్ణను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు.

# నేడు హనుమత్ శోభాయాత్ర

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, మార్కాపురం: హనుమత్ జయంతి సందర్భంగా పట్టణంలో నేటి సాయంత్రం హనుమత్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు శోభయాత్ర కమిటీ ప్రతినిధులు తెలిపారు. తర్లుపాడు రోడ్ లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి ప్రధాన వీధి గుండా 4 మాడవీధుల మీదుగా శోభాయాత్ర చెన్నకేశవ స్వామి ఆలయంలోకి చేరుకుంటుంది. శోభయాత్రలో మహిళల కోలాటాలు, హనుమాన్ చాలీసా పారాయణము, హనుమాన్ విగ్రహ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నిర్వాహకులు గోపాలుని హరిహరరావు, గుంటక సుబ్బారెడ్డి, సిరసనగండ్ల శ్రీనివాసులు, దేవిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు.

## నెంబర్ ప్లేట్లపై...ఇష్టం వచ్చిన రాతలు రాస్తే సీజ్ చేస్తాం

**మొదటి పేజి తరువాయి**

ఎమ్మెల్యే తాలూకా అని రాయించుకున్నారు.ఆ బైక్ పట్టణం లో హల్చల్ చేస్తోంది. దీనితో బైక్ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీనిపై స్పందించిన సిఐ, అలాంటి బైక్ లు కనిపిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## కార్డన్ సెర్చ్ లో 5 ద్విచక్ర వాహనాలు 1ఆటో సీజ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో గల పిఆర్ కాలనీలో సీఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సరైన పత్రాలు లేని 5 ద్విచక్ర వాహనాలను 1 ఆటో ను సీజ్ చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సర్కిల్ పరిధిలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం నేరుగా పోలీసులకు అందించాలని సి ఐ సోమయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ సోమయ్య ఎస్ఐ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# గిద్దలూరులో పకడ్బందీగా 10 పరీక్షలు విజయవంతం

**- చీఫ్ శ్రీనివాసరెడ్డి**



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణం లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10 వ తరగతి పరీక్షా కేంద్రంలో శుక్రవారం సోషల్ స్టడీస్ పరీక్షకు 54 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 23 మంది హాజరయ్యారు. 31 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని సెంటర్ చీఫ్ సూపర్ ఇంటెండెంట్ తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రం వెలుపలనే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, పకడ్బందీగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లు సమర్థవంతంగా విధి నిర్వహణ చేసినందుకు వీరికి ఛీఫ్ శ్రీనివాస్ రెడ్డి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డాక్టర్ మొర్రి పిచ్చయ్యలు అభినందనలు తెలిపారు.

## ఆంజనేయ స్వామికి లక్ష పదకొండు వేల తమలపాకులతో పూజలు







అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని చింతకుంట శ్రీ అంబా మల్లేశ్వర నాగ వీరాంజనేయ స్వామి వారి జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో స్వామి వారికి లక్ష పదకొండు వేల తమల పాకులతో 250 మంది దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలో వేద పండితులతో పూజలు నిర్వహించడం జరిగింది. కమిటీ వారి ఆధ్వర్యంలో దంపతులు పూజించిన తమలపాకులు రామ నామస్మరణతో వీరాంజనేయ స్వామి వారి పాదపద్మముల వద్దకు చేర్చి ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పువ్వాడ మురళి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

# త్రాగునీరు అందించిన కౌన్సిలర్

### - హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు





అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని 14 వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు అర్బన్ కాలనీలో గత మూడు రోజుల నుండి త్రాగు నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఇబ్బందిని గమనించి త్రాగు నీరు కోసం ఇబ్బంది పడకుండా ప్రజలకు ట్యాంకర్ ద్వారా త్రాగు నీరు ను అందించడం జరిగింది. అర్బన్ కాలనీ ప్రజలు వార్డు కౌన్సిలర్ పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# వైయస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ



అగ్ని న్యూస్,మార్కాపురం: డాక్టర్ వైయస్ఆర్ మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ వి వి నాగరాజమన్నార్, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రిల ఆధ్వర్యంలో రెండు రోజుల క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ శుక్రవారం ప్రారంభమైంది. ఈ శిక్షణలో భాగంగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కోశ ముఖద్వారా క్యాన్సర్,నోటి క్యాన్సర్ల గురించి హెూమీ బాబా క్యాన్సర్ సెంటర్ వైజాగ్ లో శిక్షణ పొందిన ప్రభుత్వ వైద్య కళాశాల ఒంగోలు ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తిరుమలరావు వారి వైద్య బృందం, మార్కాపురం వైద్య కళాశాల ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి ప్రసన్న రాణి ఇతర వైద్యులకు శిక్షణనిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ వి వి నాగరాజ మన్నార్ మాట్లాడుతూ 70 శాతం క్యాన్సర్ లను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్లకు సంబంధించిన వివిధ రకాల పుండ్లు పరీక్షల గురించి తెలిపారు.

# చంద్రబాబు నాయుడుతో మాగుంట భేటీ



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని చంద్రబాబు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు పరిధిలో జరిగిన ఓటింగ్ సరళి పై,ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై వారిరువురూ చర్చించినట్లు తెలుస్తుంది. ఆయనతో పాటు మాగుంట తనయుడు రాఘవరెడ్డి సైతం పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


జై శ్రీరామ్
శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు
హనుమాన్ జయంతి సందర్భముగా
20 అడుగుల భారీ
హనుమాన్ విగ్రహంతో
అంగరంగ వైభవంగా...
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి శనివారం
హనుమాన్
శోభాయాత్ర
ది. 01-06-2024
శనివారం సా॥ 4 గం॥లకు
మార్కాపురం పట్టణంలో
తర్లుపాడు రోడ్ నందు గల
ఆంజనేయస్వామి దేవాలయం
నుండి శోభాయాత్ర ప్రారంభమగును.

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

క్రమ-శిక్షణాయుతమైన
విద్యకు ఖచ్చితమైన భరోసా...



Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

| INTERMEDIATE | | DEGREE COURSES | | PG COURSES |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)